# అతనికంటె ఘనుడు!

పూర్వం ఒకప్పుడు రాముడు భీముడూ అనే దొంగ లిద్దరు ఒక చెరువుగట్టున కలిసికొన్నారు. వాళ్ళిద్దరూ చెరొక ఊర్లోనూ నివసిస్తున్నారు. రాముడు ఒక మట్టి పాత్ర చేత పుచ్చుకుని వున్నాడు. భీముడు ఒక అన్నపు కెరడు పట్టుకుని వున్నాడు. అది ఉదయం పది గంటల సమయం.

"నేనీ బియ్యాన్ని ఇప్పుడు వండుకోవాలి. నాకు వంటకూడా సరిగ్గా చేతకాదు. అసలే ఆకలిగా వుంది... ఎవరూ అన్నమేనా పెట్టేరు కారు..." అంటూ రాముడు విసుగ్గా మూలుగుతూ వస్తున్నాడు భీముని వైపు.

"నాకు ముష్టి ఎవ్వరూ బియ్యమేనా వేశారుకాదు ఈ చద్దిఅన్నం నాకసలు పడదు. బియ్యమయితే వండుకుతిందును..." అనుకుంటూ రాముని వైపు నడిచేడు

ఒకరిమాటలు ఒకరికి వినిపించే లాగే అనుకున్నారు. వాళ్ళిద్దరికీ ఆలోచనలు తట్టేయి.

"ఇదిగో ఏమోయ్ ... నీ పేరేమిటి?" అని అడిగాడు రాముడు.

"నా పేరు భీముడు ... మరయితే నీపేరేమిటి ?"

"రాముడు ... నువ్వేం చేస్తూంటావు?" ఆశగా చూస్తూ అడిగేడు.

"ముష్టెత్తుకుంటూంటాను...మరి నువ్వో ?"

"నాపనీ అదే ... వెధవది ఈ బియ్యాం వండుకోవడం ఎలాగో తెలియట్లా లేదు. ఎవరూ అన్నం పెట్టేరుకాదు..." భీముని వైపు చూస్తూ నసుక్కున్నాడు రాముడు.

"నా కెవళ్లూ ఒక్క బియ్యపు గింజ పెట్టేరుకారు. ఒక్కమ్మ ఈ చద్దన్నం కూడు పడేసింది. నాకసలే అజీర్ణం ... పడదు ... ఎలాగా అని చూస్తున్నాను..." అన్నాడు భీముడు రాముని బియ్యాంకేసి చూస్తూ.

"అయితే ఓపని చేద్దామా?" అన్నాడు రాముడు.

"ఏమిటది...?"

## "మధుశ్రీ"

"నీకు చద్దిఅన్నం పడదుకనక... నేను అన్నం వండుకోలేను కనక మనిద్దరం ఒకరివి ఒకరికి మార్చుకుంటే...?" అన్నాడు.

"అవును. అదే నేనూ అనుకుంటున్నాను." అంటూ ఒకరివి ఒకరు పుచ్చుకున్నారు. ఒకరి మాయ ఒకళ్ళకి తెలియదు. నా మాయలో అంటే నామాయలో అనుకుంటూ ఇద్దరూ చెరో వైపుకీ గబగబా వెళ్లిపోయేరు మార్చుకున్న వాట్లతో.

చెరో చెట్టుచాటుకీ వెళ్ళి చూసుకుని ఆశ్చర్యపోయేరు! చూసుకుంటే ఏముంది? రాముడు తన మట్టిపాత్రలో నిండా ఇసుకపోసి దానిమీద ఇసుక కనబడకుండా బియ్యపుగింజలు పేర్చేడు! భీముడు నల్ల రేగడిమన్ను అన్నపు కరడు ఆకారంగా చేసి దానిమీద మట్టి కనబడకుండా అన్నపు మెతుకులు అంటించాడు. ఈ మాదిరిగా రాముడూ, భీముడూ వొకర్ని వొకరు దగా చేసుకున్నారు!

ఇద్దరూ తక్షణం వెనుదిరిగి ఒక చెట్టుక్రింద కలుసుకున్నారు. "ఇదేం పనిరా రాముడూ" అంటే "ఇదేం పనిరా భీముడూ" అనుకున్నారు. ఒకరి తెలివికి ఒకరు మెచ్చుకుని "భాయీ...భాయీ" అని చేతులు కలుపుకున్నారు. అప్పటినుండీ వారిద్దరు తోడుదొంగలు.

"ఇంత తెలివైనవాళ్లం మన ఇద్దరం కలిస్తే ఇంక ఏమన్నా వుందా? ...ఎంత డబ్బైనా దోచుకోవచ్చు" అన్నాడు రాముడు.

"అవున్రా రాముడూ...నడు... మనిద్దరం "బిజినెస్" పెడదాం..." అంటూ ఇద్దరూ కలిసి బయలుదేరేరు. అడవులూ, కొండలూ దాటి దాటి చివరకొక అడవిదగ్గిర ఒక పేదరాసి పెద్దమ్మని కలుసుకున్నారు.

ఆమెకు ఎనభయ్ ఏళ్లుంటాయి. కదురులాటి మనిషి. ఎన్నో డక్కాముక్కీలు తీరింది. వీళ్ళను అంత దూరాన్నుంచే చూసి—

"రండి నాయనా రండి ... ఈ ముసలి ముండమీద మీ కే నా

## ★ ఆతని కంటె ఘనుడు! ★

దయుంది ... నా కెవ్వరూ లేరు ... చస్తే గుక్కెడు నీళ్లు పొయ్యడానికే లేదు!..." అంటూ కన్నీరు మున్నీరుగా విలపించింది.

రాముడూ భీముడూ ఆమె మాటలకు ఊహుఁ ... బాధ పడిపోయేరు...ఎంతో జాలి నటించేరు. ఒకళ్ల మొఖంకేసి ఒకళ్లు చూశారు. దీనిదగ్గిర చాలా డబ్బు వుండి వుంటుంది. ఎలాగయినా చెక్కెయ్యాలని అనుకున్నారు. ఎంతో జాలీ దయా నటిస్తూ

"అయ్యో అదేమిటి బామ్మా... మేం వున్నాంగా ... నీ కేలోటూ రాదు. రానివ్వం. బాధపడకు" అని ఊరడించేరు. ఆమె కన్నీరు తుడుచుకుంటూ—"మా నాయనే...! ఎంత మాటన్నార్రా ...!! ఇక్కడ తినండి ... హాయిగా మసలండి... మీ కిద్దరికీ చెరో పనీ చెబుతాను. ఆ పనులు చేసుకోవడం హాయిమంటూ పడుండడం ... ఇదే మీ పని...అన్నట్లు అదిగో ఆ భోషాణం దాన్నిండా డబ్బు వుంది. నా అనంతరం అది మీదే..." అని చెప్పి "మీ పేర్లేమిటి?" అడిగింది పెద్దమ్మ.

"నా పేరు రాముడూ... వీడి పేరు భీముడూ..." అని విన్నవించుకున్నారు.

"రాముడూ ... అదిగో నువ్వు ఆవుని మేపు ... భీముడూ నువ్వు ఆ వంగతోటలోకి నీరుతోడు ... ఇదంతా మీ కేనర్రా..." అంది పెద్దమ్మ సాగదీసుకుంటూ.

రాముడు భీముడూ ఓస్ ఇంతేనా పని అనుకుని మురిసిపోయేరు. కీలు దొరికినప్పుడు ఆ భోషాణం కొట్టెయ్యాలని చూస్తున్నారు.

ఆ ఆవు సంగతేమిటీ అది "అ" అంటే ఆరు ఆమడలదూరం పరుగెడుతుంది. ఈ దురోమంటూ రాముడుకూడా పరుగెట్టి దాన్ని మేపుకుని వచ్చేసరికి సాయంత్రం అయ్యేది. వంగతోటెలా వుందీ? దిబ్బమీద ఎత్తుగా వుంది. పల్లంలో నుయ్యివుంది. ఎన్నినీళ్లుతోడిపోసినా అన్నీ మళ్ళీ నూతులోకే వస్తున్నాయి. పాపం స్నేహితులిద్దరూ ఎప్పుడో వచ్చే సంపదకోసం నానా యాతనా పడుతున్నారు. మళ్ళీ అక్కడ స్వార్థం ఒకరిపని ఒకరికి మార్చుకుందామని బుద్ధిపుట్టింది. ఒకనాడు రాముడన్నాడు భీమునితో–

"ఒరే భీముడూ నీ పని ఎలా వుందిరా...?"

"ఆఁ...ఏముందిరా మాంచి సులువుగా వుందిలే...!...కాని నీ పనెలా వుందిరా?"

ఆఁ...పెద్ద నాకేంవుందిరా ఆవునోకసారి విప్పడం కులాసాగా కూర్చోవడం...మేతమేసి అది మళ్ళీ నా దగ్గిర కొచ్చి నిలబడుతుంది" అన్నాడు గొప్పగా.

"అయితే భీముడూ...కొన్నాళ్లపాటు మనిద్దరం పనులు మార్చుకుందామేమిత్రా?" రాముడడిగేడు. మార్చుకున్నారు అనుకోవడమే తడవుగా. ఒకళ్ల పనిలో బరువులు ఒకళ్లకి తెలిసాయి! ఒక నాడు కూర్చుని ఈ పెంకిముండని ఎలాగయినా మాయచేసి డబ్బంతా కొట్టుకుపోవాలని ప్లాన్ వేసుకున్నారు. పెద్దమ్మ వీళ్ళ ప్లాన్ కనిపెట్టింది.

రాముడూ భీముడూ ఆ రాత్రి నిద్రపోలేదు. పెద్దమ్మ పోరాత్రి వేళ లేచి "ఎందుకేనా మంచిది... దొంగలుంటున్నారట" అనుకుంటూ భోషాణం పట్టుకెళ్ళి దభీమని నూతులో పారేసింది. రాముడూ, భీముడూ బలే అనుకుంటే బలే అనుకున్నారు. పెద్ద ఇంట్లోకి పోయి హాయిగా పడుక్కుంది.

మిత్రులిద్దరూ లేచేరు. కడుబ నూతులో దిగేడు. దిగి పెట్టి తెరచి చూసేడు. దానినిండా రాళ్లున్నాయి. రాముడు లోపలికి దిగేడు. ఒక్కొక్క రాయే తీసి నూతులో పారేసి తను అందులో కూర్చుని, ఆ భోషాణానికి త్రాడుకట్టి లాగేయ్‌రా అన్నాడు. భీముడు భోషాణం పైకి తీసి నెత్తిన పెట్టుకుని పరుగుపెట్టడం మొదలుపెట్టేడు. ఒక అడవిలోంచి వెళ్తూండగా..."ఆగు ఆగు" అని వినిపించింది భీముడికి. ఇంకా గబగబా పరుగెట్టడం మొదలుపెట్టేడు భీముడు రాముడు వస్తున్నాడని.

"ఆగు ఆగు" అని మళ్లీ వినిపించింది. ఇదేమిట్రా దగ్గరనుండి వినిపిస్తూందని భీముడు భోషాణం క్రిందికి దింపి ఆయాసంతీర్చుకుని వెను దిరిగి చూశాడు. ఎక్కడా ఎవడూ కనబడలేదు. ధైర్యంగా పెట్టె తెరచాడు. చూస్తే లోపలనుండి రాముడివతలకు వచ్చేడు

"హారి! నువ్వట్రా? రాముడూ ...!" అని ప్రశ్నించేడు.

"అవున్రా" అంటూ బట్టలు దులుపుకుని ఇవతలకు వచ్చేడు.

"మరి డబ్బేదిరా?"

"ఆ ముండ వెర్రిదనుకున్నావా? మహాకంటె గట్టిది. అందులో అన్నీ

గులకరాళ్లే!...రాళ్లని చెబితే నువ్వు నన్ను నూతిలో వదిలేసి పోతావని నేనందులో కూర్చుని వచ్చేను.

"మళ్లీ ఇద్దరూ బయలుదేరి ఒక ఊరు చేరుకున్నారు. ఆ దేశపు రాజు ఒక ఆరునెలల క్రితం చచ్చిపోయేడని ఆ ఊళ్లో చెప్పుకుంటూ వుండగా స్నేహితులిద్దరూ విన్నారు. యువరాజు పాలిస్తున్నాట్ట.

రాముడూ భీముడూ ఒక ప్లాన్ వేసుకున్నారు.

ఇద్దరూ రాజధాని చేరేరు. ఆ వూళ్లో స్మశాన వాటికలో ఒక గొయ్యి తీసి రాముణ్ణి అందులో కూర్చోమని పైన కర్రలూ అవీ పడేసి అవి కనబడకుండా మట్టితో పూడిచేడు భీముడు. నేలలాగేవుంది. వెంటనే భీముడు రత్నాల వర్తకుడి వేషం వేసుకుని కోటగుమ్మం దగ్గర కూర్చొని "మొర్రో" మని ఏడవటం మొదలుపెట్టేడు. ఎందరో వచ్చి అడిగేరు "ఎందు కేడుస్తున్నావ"ని. ఏమీ సమాధానం చెప్పకుండా ఏడవడం సాగించేడు. మంత్రి వచ్చి ఈ ఏడుపు చూసి ఎన్నో అడిగి ఇక లాభం లేక యువరాజుతో చెప్పి తీసుకు వచ్చేడు "కోటగుమ్మంలో కూర్చొని" అన్యాయం అంటూ ఎవరో వర్తకు డేడుస్తున్నాడని.

యువరాజు వచ్చి "ఏమిటి అన్యాయం? ఎందు కేడుస్తావు?" అనడిగేడు.

"నేను రత్నాల వర్తకుణ్ణండి... బాబయ్యా ... నాకు మీ. నాన్నగారికీ మంచిస్నేహం అండి నలభయ్ వేలరూపాయలు విలువ చేసే రత్నాలు మీ నాన్నగారి కిచ్చి డబ్బు మీదగ్గిరే అట్టేపెట్టమని వర్తకానికి దేశాంతరం పోయానండి. తీరా వచ్చేటప్పటికి ఆయన పోయారని తెలిసిందండి ... ఇంక నాడబ్బు రాదని చెప్పి ఏడుస్తూ కూర్చున్నానండి. అంటూ వలవల ఏడవడం మొదలు పెట్టేడు.

"అయితే డబ్బివ్వాలన్నట్టు నమ్మకం ఏమిటి?" యువరాజడిగేడు.

"ఏదో మాట నమ్మకం మీద పోయేదండి మా వర్తకం...ఏ ఆధారాలూ లేవండి.. ఇంక దేముడే దయండి..." అంటూ గట్టిగా ఏడిచేడు. మళ్లీ ఇలా అన్నాడు. "నిజంగా నాకు ఇయ్యాలంటే ఆయనను దహనం చేసినచోట పిలిచి అడగండి ఊ అంటే ఇయ్యండి. లేక పోతే వద్దు." అన్నాడు.

సరేనంటూ యువరాజూ భీముడూ మిలిగిన అనుచరులూ స్మశాన వాటికకు వెళ్లేరు. "పిలవండి. అడగండి" అన్నాడు ఒకచోట నిలబడి భీముడు

"నాన్నా మనం ఈ వర్తకుడికి నలభయ్ వేలరూపాయలియ్యాలా?" అని అడిగాడు గాలిలోకి చూస్తూ యువరాజు.

"ఊ...ఇవ్వాలి నాయనా...!" అంది ఒకగొంతు. అది భూమిలో కూర్చున్న రాముడే అన్నాడు. యువరాజూ పరివారం ఆశ్చర్యపోయేరు. వర్తకుణ్ణి ఇంటికి తీసుకు వెళ్లి అణా పైసలతో లెక్కచూసి ఇచ్చాడు యువరాజు.

ఈ డబ్బుమూట పట్టుకుని భీముడు రాముణ్ణి లేపకుండా ఒక కాలువగట్టు పట్టుకుని పరుగెట్టి పరుగెట్టి ఆయాసంవచ్చి ఒక చెట్టు క్రింద పడుక్కున్నాడు డబ్బుమూట మొలబంటినీటిలో దాచికొని. ఎప్పటికీ భీముడు రాకపోవడం వల్ల రాముడికి అనుమానం వేసింది. గభీమని ఇవతలకి వచ్చి ఊళ్లో పరుగెట్టి ఊళ్లోవాళ్ల నడిగేడు "భీముడనేవాడు మూటనెత్తిన పెట్టుకుని ఎలా వెళ్లేడు" అని. కాలువగట్టునే పోయేడుఅని చెప్పేరు. రాముడు కాలువగట్టునే పోయి పోయి చెట్టుక్రింద పడుకుని నిద్రిస్తున్న తనమిత్రుణ్ణి చూసి ఎగిరిగంతేశాడు. వొళ్లంతా తడిమేడు. ఎక్కడా డబ్బుమూట కనబడలేదు. పాదాలదగ్గరనుండీ వాకటం మొదలుపెట్టేడు. మొలవరకూ తియ్యగానూ అక్కడనుండి ఉప్పగానూ వుంది. అంచాత మొలబంటినీళ్లలో దాచేడని ఆ కాలువలో మొలలోతునదిగి వెతికేడు. అక్కడే వుంది డబ్బుమూట!

ఆ మూట తీసుకుని బయలుదేరి దారిలో రెండు ఎడ్లు కనబడితే ఒకదానిమీదఎక్కి వెళ్లిపోయేడు ఒక గడ్డిమేటి కనబడింది. అక్కడ ఆ ఎద్దుని వదిలి గడ్డి మేటిలో దూరాడు రాముడు!

భీముడికి మెలుకువ వచ్చి చూసే బోయేటప్పటికి డబ్బుమూట కనబడలేదు. అడుగులజాడ చూసుకొంటూపోయేడు కొంత దూరం పోయేటప్పటికి అక్కడ ఒక్కటే ఎద్దు కనబడింది భీముడికి. అయితే రెండో ఎద్దు ఏమయినట్టు? అనుకొని ఆ యెద్దుమీద తనెక్కి బయలుదేరేడు. ఆ గడ్డిమేటిదగ్గర కొచ్చేటప్పటికి అక్కడ ఒకే ఎద్దు కనబడింది. ఇక్కడే ఉండి ఉంటాడనుకొని ఎద్దుమీదినుంచి దిగి

# సంకల్ప వికల్పాలు

రాణి }
వాణి } అక్కచెల్లెండ్రు

సరళ: వారి స్నేహితురాలు

తులసమ్మ: వారి మేనత్త.

(స్థలం: సుందర రామయ్యగారి మేడలో రాణి గది)

తుల: మళ్ళీ మళ్ళీ నీకు చెప్పాల్సిన అవసరంలేదు రాణీ! శుక్రవారం సాయంత్రం ఆరింటికల్లా నువ్వూ, వాణి మా యింటిదగ్గర హాజరుకావాలి.

రా: అదికాదత్తయ్యా...

తుల: కాదు గీదంటే ఒప్పుకునేమనిషి నా రాణీ మీ తులసమ్మత్తయ్య! ఒకవేళ నేనూరుకున్నా మీ మామగారూరుకోరు.

రా: మామయ్య సాధారణంగా దేనికీ ఒప్పుకోడులే అత్తయ్యా!

## అతనికంటె ఘనుడు

అక్కడ వెతికేడు. ఎక్కడా కనబడలేదు. గడ్డిమేటిలో వుంటాడని ఎద్దు మెడలో గంటవిప్పి తన మెడలో కట్టుకుని గడ్డిమేటిచుట్టూ తిరిగేడు. "ఏమిటి ఇలా తిరుగుతూంద"ని భీముడు బుర్ర ఇవతలకి పెట్టి చూశాడు. గబుక్కున వాణ్ణి పట్టుకుని ఇవతలకు లాగేడు భీముడు.

"హారినీ..."అంటే హారినీ అనుకుని ఆడబ్బు ఇద్దరూ సమంగా పంచుకుని హాయిగా వున్నారు. అతనికంటె అతను ఘనుడు!! ★

[ఒకానొక సంస్కృత కథ ఆధారంగా]

కానీ నువ్వూ అలాగే పట్టుబట్టి కూచుంటే ఎలాగ? మా పిన్నికూతురు తెలుసుగా నీకు, విమల, అది శుక్రవారం వస్తానని జాబు వ్రాసింది. వస్తే సినిమా కెళ్ళాలంటుందో ఏమిటో!

తుల: మరేం ఫరవాలేదులే రాణీ! విమల వస్తే దాన్నీ మా యింటికి తీసుకురా. చూచి చాల రోజులయింది (లేస్తూ) మరి నేనిక వెళ్తాను రాణీ! ఈ పాటికి మీ మామయ్య ఆఫీసునుంచీ వచ్చి వుంటారు.

మధురాంతకం
రాజారాం

రా: సరే అత్తయ్యా!

తుల: మరి శుక్రవారం సాయంత్రం?

రా: రాక తప్పుతుందా అత్తయ్యా!

తుల: అదీ మంచివాళ్ళలక్షణం. వెళ్తున్నాను రాణీ! వాణి ఎక్కడుందో కనపడ్డం లేదు. తప్పకుండా రమ్మన్నానని చెప్పు. (నిష్క్రమిస్తుంది)

రా: (లోపలికి చూస్తూ) అమ్మా! అమ్మా!

వా: (తలుపుచాటునుంచీ వస్తూ) అమ్మ తోట్లోకి వెళ్ళింది.

రా: మనల్ని అత్తయ్య విందుకు రమ్మంది.

వా: విన్నాను, విన్నాను. అక్కయ్యా! అత్తయ్యగారి విందు కొక నమస్కారం. నాకు వేరే పనుంది.

రా: అదేమిటే! ఆవిడ నిన్ను తీసుకురమ్మని మరీమరీ చెప్పి వెళ్లింది.

వా: అవునమ్మా అక్కా! అంతా విన్నాను.

రా: మరి రానంటున్నావే!

వా: ఎలా వస్తాను! నాన్నగారు శుక్రవారం సాయంత్రం ఫస్టుషోకి రెండు టికెట్లు తెచ్చియిచ్చారు. మళ్ళీ శనివారం చూడాలంటే చూడలేం అక్కయ్యా! శుక్రవారంతో ఆఖరు.

రా: ఐతే యిప్పుడేం చేయాలబ్బా!

వా: చేయడానికేముంది! విందుకు రావడానికి వీల్లేదని అత్తయ్యకొక కబురు పంపించు. హాయిగా యిద్దరమూ వెళ్ళి సినిమా చూచొద్దాం.

రా: వద్దు వాణీ! బాగుండదు. అత్తయ్య కోప్పడుతుంది.

వా: అత్తయ్య కోప్పడుతుందని సినిమాప్రోగ్రాం వదలుకుంటావా! బాగుంది. వెనుకటి కెవరో నీలాటి అమ్మాయి ఇలాగే సిరివస్తే పొమ్మన్నదట!

రా: సినిమా పోతే పోయిందిలే వాణీ! మనం విందుకే వెళ్దాం.

సరళ: (ప్రవేశిస్తూ) ఏమిటే రాణీ! పెద్ద తైలమాలో పడ్డట్టున్నారు